Namasthe Telangana - - -



# ప్రపంచంలో తొలి లిఖిత రాజ్యాంగం ఏ దేశానిది?

విజేత

For Feedback...
vijetha.nt@gmail.com






S. Madhukiran
Director
Focus Academy
Dilsukhnagar
90304 96929

## భారత రాజ్యాంగం - రాజ్యాంగ రచన

**1. రాజ్యాంగ పరిషత్‌లో స్వదేశీ సంస్థానాల ప్రతినిధుల చేరికకు సంబంధించి సరైన వ్యాఖ్య?**
1) రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేసిన వెంటనే చేరారు
2) రాజ్యాంగ పరిషత్తు రాజ్యాంగాన్ని ఆమోదించిన తరువాత చేరారు
3) రాజ్యాంగ పరిషత్తులో వీరికి ప్రాతినిధ్యం ఇవ్వలేదు
4) మౌంట్‌బాటన్ ప్రణాళిక-1947 ఆమోదం తర్వాత చేరారు

**2. ముసాయిదా కమిటీలో న్యాయవిద్య అభ్యసించని ఒకే ఒక సభ్యుడు?**
1) కేఎం మున్షీ
2) టీటీ కృష్ణమాచారి
3) గోపాలస్వామి అయ్యంగార్
4) మహమ్మద్ సాదుల్లా

**3. 'అతి త్వరలో రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరుగుతాయి. వాటికి ఎన్నికైన సభ్యులు రాజ్యాంగ పరిషత్ సభ్యులను ఎన్నుకుంటారు' అని 1945లో ఆలిండియా రేడియోలో ప్రకటించినవారు?**
1) లార్డ్ వేవెల్ 2) లార్డ్ మౌంట్ బాటన్
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) బీఆర్ అంబేద్కర్

**4. రాజ్యంగంలోని కింది ఏ నిబంధనలు 1950, జనవరి 26కు ముందే అమల్లోకి వచ్చాయి?**
ఎ. పౌరసత్వం బి. ఎన్నికలు
సి. రాష్ట్రపతి ఎన్నిక డి. సమాఖ్య వ్యవస్థ
1) ఎ, బి 2) బి, సి 3) ఎ, బి, సి 4) పైవన్నీ

**5. రాజ్యాంగ పరిషత్‌కు సంబంధించి కింది వ్యాఖ్యల్లో సరైనవి?**
ఎ. కొన్ని స్వదేశీ సంస్థానాలకు రాజ్యాంగ పరిషత్‌లో ప్రాతినిధ్యం లేదు
బి. రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికలు ప్రత్యక్షపద్ధతిలో జరిగాయి
సి. రాజ్యాంగ పరిషత్ తాత్కాలిక పార్లమెంటుగా కూడా పనిచేసింది
1) ఎ 2) బి, సి 3) ఎ, సి 4) పైవన్నీ

**6. కింది వాటిని జతపర్చండి.**
ఎ. 1947, జూలై 22 1. జాతీయ గీతం ఆమోదం
బి. 1950, జనవరి 24 2. జాతీయ చిహ్నం ఆమోదం
సి. 1950, జనవరి 26 3. జాతీయ క్యాలెండర్ ఆమోదం
డి. 1957, మార్చి 22 4. జాతీయ జెండా ఆమోదం
1) ఎ-4, బి-1, సి-2, డి-3
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-2, బి-3, సి-4, డి-1

**7. రాజ్యాంగ పరిషత్‌లో ఎక్కువ ప్రాతినిధ్యం కలిగిన ప్రావిన్స్?**
1) మద్రాసు 2) బీహార్
3) బొంబాయి 4) సంయుక్త రాష్ట్రాలు

**8. భారత స్వాతంత్య్ర చట్టం-1947 ద్వారా వచ్చిన మార్పులు?**
ఎ. రాజ్యాంగ నిర్మాణసభ పూర్తి సార్వభౌమ సంస్థ అయ్యింది
బి. రాజ్యాంగ నిర్మాణసభ స్వతంత్ర భారతదేశానికి మొదటి పార్లమెంట్ అయ్యింది
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**9. కింది వాటిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చైర్మన్‌గా ఉన్న కమిటీలు ఏవి?**
ఎ. రాష్ట్రాలతో సంప్రదింపుల కమిటీ
బి. ప్రాథమిక హక్కుల కమిటీ
సి. రాష్ట్రాల రాజ్యాంగ కమిటీ
1) ఎ, బి 2) సి 3) బి, సి 4) ఎ, సి

**10. రాజ్యాంగ పరిషత్ ఎన్నికకు సంబంధించి సరైన వ్యాఖ్య?**
ఎ. వయోజన ఓటింగ్ పద్ధతి ప్రకారం భారత ప్రజలతో రాజ్యాంగ నిర్మాణసభ ప్రత్యక్షంగా ఎన్నుకోబడింది
బి. స్వదేశీ సంస్థానాల సభ్యులను వయోజన ఓటుద్వారా కాకుండా నామినేషన్ పద్ధతి ద్వారా నియమించారు
సి. ప్రతి ప్రావిన్సు, స్వదేశీ సంస్థానానికి వాటి జనాభా ప్రాతిపదికపై సీట్లను కేటాయించారు
1) బి, సి 2) ఎ, బి 3) ఎ, సి 4) పైవన్నీ

**11. రాజ్యాంగాన్ని ఆమోదించడానికి రాజ్యాంగపరిషత్ ఎన్నిసార్లు సమావేశమైంది?**
1) 15 2) 19 3) 11 4) 9

**12. రాజ్యాంగ పరిషత్‌లో త్రివర్ణ పతాకాన్ని జాతీయ జెండాగా ప్రతిపాదించినవారు?**
1) హంసా మెహతా 2) జవహర్‌లాల్ నెహ్రూ
3) కామత్ 4) జేబీ కృపలాని

**13. రాజ్యాంగ పరిషత్‌ను ఉద్దేశించి ప్రసంగించిన మొదటి వ్యక్తి?**
1) జవహర్‌లాల్ నెహ్రూ 2) రాజేంద్రప్రసాద్
3) సచ్చిదానంద సిన్హా 4) అల్లాడి కృష్ణస్వామి అయ్యర్

**14. రాజ్యాంగ పరిషత్ తాత్కాలిక పార్లమెంటుగా శాసనవిధులను నిర్వహించే సమయంలో అధ్యక్షుడు ఎవరు?**
1) రాజేంద్రప్రసాద్ 2) సచ్చిదానంద సిన్హా
3) బీఆర్ అంబేద్కర్ 4) జీవీ మౌలాంకర్

**15. కింది వాటిలో రాజ్యాంగానికి సంబంధించి గ్రహించిన అంశాలు, వాటి ఆధారాలను జతపర్చండి.**
ఎ. ఏక పౌరసత్వం 1. అమెరికా రాజ్యాంగం
బి. న్యాయసమీక్ష 2. ఆస్ట్రేలియా రాజ్యాంగం
సి. ఉభయసభల సంయుక్త సమావేశం 3. ఐర్లాండ్ రాజ్యాంగం
డి. నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి 4. బ్రిటన్ రాజ్యాంగం
1) ఎ-4, బి-3, సి-2, డి-1
2) ఎ-4, బి-1, సి-2, డి-3
3) ఎ-1, బి-2, సి-4, డి-3
4) ఎ-2, బి-4, సి-1, డి-3

**16. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేసిన కమిటీల్లో అతిపెద్దది?**
1) ప్రాథమిక హక్కుల కమిటీ
2) ముసాయిదా కమిటీ
3) సలహా సంఘం
4) నియమనిబంధనల సంఘం

**17. రాజ్యాంగాన్ని ఒక అతుకుల బొంతగా విమర్శించినవారు?**
1) సైమన్ 2) మౌంట్ బాటన్
3) ఐవర్ జెన్నింగ్స్ 4) గ్రాన్ విల్లే ఆస్టిన్

**18. తొలుత ఆమోదించిన రాజ్యాంగంలో ఎన్ని అధికరణలు ఉన్నాయి?**
1) 391 2) 392 3) 394 4) 395

**19. రాజ్యాంగంలోని సమాఖ్య నమూనాను ఏ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?**
1) ఐర్లాండ్ 2) కెనడా
3) ఇంగ్లండ్ 4) అమెరికా

**20. కింది ఏ లక్షణాన్ని భారత రాజ్యాంగం స్వతహాగా ఏర్పాటు చేసుకుంది?**
1) దిగువసభ ఆధిక్యత
2) రాజ్యసభ సభ్యుల ఎన్నిక
3) రిట్లు జారీచేసే విధానం
4) ఆర్థిక సంఘం

**21. రాజ్యాంగ దినోత్సవంగా ఏ రోజును నిర్వహిస్తున్నారు?**
1) డిసెంబర్ 9 2) ఆగస్టు 15
3) నవంబర్ 26 4) జనవరి 26

**22. రాజ్యాంగాన్ని హిందీలో చేతితో రాసినవారు?**
1) ప్రేమ్ బిహారీ నారాయణ్
2) వసంత్ కృష్ణ వైద్య
3) రామ్ మనోహర్ సిన్హా 4) నందలాల్ బోస్

**23. రాజ్యాంగ పరిషత్‌లో అధ్యక్ష తరహా వ్యవస్థకు అనుకూలంగా ప్రతిపాదన చేసినవారు?**
1) వల్లభాయ్ పటేల్ 2) బీఆర్ అంబేద్కర్
3) కేఎం మున్షీ 4) కేటీ షా

**24. మారుతున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించాలంటే అదృఢ రాజ్యాంగం ఉండాలని రాజ్యాంగ పరిషత్‌లో వాదించినవారు?**
1) గోపాలస్వామి అయ్యర్ 2) కేఎం మున్షీ
3) హెచ్‌వీ కామత్
4) జవహర్‌లాల్ నెహ్రూ

**25. రాజ్యాంగ పరిషత్‌లో కాంగ్రెస్ సభ్యుడు కానివారు?**
1) టీటీ కృష్ణమాచారి 2) బీఆర్ అంబేద్కర్
3) జేబీ కృపలాని 4) కేఎం మున్షీ

**26. రాజ్యాంగ పరిషత్‌లో సభ్యుడు కానివారు?**
1) రాజేంద్రప్రసాద్ 2) అబుల్ కలామ్ ఆజాద్
3) నీలం సంజీవరెడ్డి 4) మహాత్మాగాంధీ

**27. రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశం ఎక్కడ జరిగింది?**
1) బొంబాయి 2) లాహోర్
3) కోల్‌కతా 4) న్యూఢిల్లీ

**28. రాజ్యాంగ పరిషత్‌లో ఆంగ్లో-ఇండియన్లకు ప్రాతినిధ్యం వహించినవారు?**
1) దాదాభాయ్ నౌరోజి 2) అనిబిసెంట్
3) ఫ్రాంక్ ఆంథోని 4) పెథిక్ లారెన్స్

**29. రాజ్యాంగ ముసాయిదా కమిటీ సభ్యుడైన డీపీ ఖైతాన్ మరణించగా, ఆయన స్థానంలో ఎవరిని నియమించారు?**
1) గోపాలస్వామి అయ్యంగార్ 2) కేఎం మున్షీ
3) టీటీ కృష్ణమాచారి 4) మాధవరావు

**30. గణతంత్ర అనే పదాన్ని ఏ రాజ్యాంగం నుంచి గ్రహించారు?**
1) ఫ్రాన్స్ 2) అమెరికా
3) కెనడా 4) ఇంగ్లండ్

**31. ప్రపంచంలో మొదటి లిఖిత రాజ్యాంగం ఏ దేశానిది?**
1) ఆస్ట్రేలియా 2) రష్యా
3) అమెరికా 4) భారత్

**32. దేశానికి ఒక రాజ్యాంగ నిర్మాణసభ ఉండాలని మొదట ప్రతిపాదించినవారు?**
1) ఎంఎన్ రాయ్ 2) జవహర్‌లాల్ నెహ్రూ
3) మహాత్మా గాంధీ 4) వల్లభాయ్ పటేల్

**33. ఏ రోజును 'స్వరాజ్య దినంగా' జరుపుకోవాలని లాహోర్ కాంగ్రెస్ సమావేశం నిర్ణయించింది?**
1) ఆగస్టు 15 2) జనవరి 26
3) నవంబర్ 29 4) డిసెంబర్ 9

**34. భారత ప్రభుత్వ చట్టం-1935కు జిరాక్స్ కాపీగా భారత రాజ్యాంగాన్ని వర్ణించినవారు?**
1) కేటీ షా 2) కేఎం మున్షీ
3) సైమన్ 4) మౌంట్ బాటన్

**35. రాజ్యాంగ పరిషత్‌కు రాజ్యాంగబద్ధ సలహాదారు ఎవరు?**
1) కేఎం మున్షీ 2) టీటీ కృష్ణమాచారి
3) బీఎన్ రావ్ 4) బీఆర్ అంబేద్కర్

**36. రాజ్యాంగ పరిషత్ పార్లమెంటుకు సంబంధించిన విధులను ఎప్పటి వరకు నిర్వహించింది?**
1) 1950 2) 1951 3) 1952 4) 1953

**37. రాజ్యాంగాన్ని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ నిర్మాణ సభలో ఎక్కువ రాజ్యాంగ సవరణలు ప్రతిపాదించినవారు?**
1) నెహ్రూ 2) వల్లభాయ్ పటేల్
3) కేఎం మున్షీ 4) హెచ్‌వీ కామత్

**38. రాజ్యాంగ పరిషత్‌ను హిందువుల సభగా వర్ణించినవారు?**
1) ఐవర్ జెన్నింగ్స్ 2) సైమన్
3) మౌంట్ బాటన్ 4) సర్ పెథిక్ లారెన్స్

**39. రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఒక రాజ్యాంగ నిర్మాణసభ కావాలని భారత జాతీయ కాంగ్రెస్ మొదటిసారి ఏ సంవత్సరంలో అధికారికంగా డిమాండ్ చేసింది?**
1) 1939 2) 1936 3) 1937 4) 1940

**40. జీవించే హక్కును ఎక్కడి నుంచి గ్రహించారు?**
1) జపాన్ 2) అమెరికా
3) నార్వే 4) దక్షిణాఫ్రికా

**41. రాజ్యాంగసభలో లక్ష్యాలు, ఆశయాలు తీర్మానాన్ని ప్రతిపాదించినవారు?**
1) అంబేద్కర్ 2) జవహర్‌లాల్ నెహ్రూ
3) వల్లభాయ్ పటేల్ 4) రాజేంద్రప్రసాద్

**42. రాజ్యాంగ పరిషత్ రాజ్యాంగాన్ని ఆమోదిస్తూ చేసిన తీర్మానంపై సంతకాలు చేసిన సభ్యుల సంఖ్య?**
1) 284 2) 256 3) 274 4) 298

**43. రాజ్యాంగ పరిషత్ సభ్యులు?**
1) ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డారు
2) అందరూ నియమించబడ్డారు
3) పరోక్షంగా ఎన్నుకోబడ్డారు
4) కొంతమంది సభ్యులు ప్రజలచేత ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డారు

**44. రాజ్యాంగ పరిషత్‌కు స్వదేశీ సంస్థానాల నుంచి నియమితులైనవారి సంఖ్య?**
1) 73 2) 83 3) 93 4) 103

**45. రాజ్యాంగ పరిషత్‌లోని వివిధ కమిటీలు, వాటి అధ్యక్షులను జతపర్చండి.**
ఎ. ప్రాథమిక హక్కుల ఉపసంఘం 1. వల్లభాయ్ పటేల్
బి. సలహా సంఘం 2. హెచ్‌సీ ముఖర్జీ
సి. అల్పసంఖ్యాక వర్గాల ఉపకమిటీ 3. రాజేంద్రప్రసాద్
డి. నియమనిబంధనల కమిటీ 4. జేబీ కృపలానీ
1) ఎ-2, బి-4, సి-3, డి-1
2) ఎ-1, బి-3, సి-4, డి-2
3) ఎ-2, బి-3, సి-4, డి-1
4) ఎ-4, బి-1, సి-2, డి-3

**46. రాజ్యాంగ పరిషత్ చిహ్నం ఏది?**
1) హంస 2) సింహం
3) పులి 4) ఐరావతం

**47. రాజ్యాంగ పరిషత్ మొదటిసారిగా ఎప్పుడు సమావేశమైంది?**
1) 1946, డిసెంబర్ 9 2) 1946, నవంబర్ 9
3) 1945, డిసెంబర్ 9 4) 1945, నవంబర్ 9

**48. రాజ్యాంగ ముసాయిదా కమిటీ సమర్పించిన రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఎప్పుడు ఆమోదించింది?**
1) 1950, జనవరి 26 2) 1950, జనవరి 24
3) 1949, నవంబర్ 26 4) 1949, డిసెంబర్ 26

### జవాబులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1-4 | 2-2 | 3-1 | 4-3 | 5-3 | 6-1 |
| 7-4 | 8-3 | 9-3 | 10-1 | 11-3 | 12-1 |
| 13-3 | 14-4 | 15-2 | 16-1 | 17-3 | 18-4 |
| 19-2 | 20-4 | 21-3 | 22-2 | 23-4 | 24-3 |
| 25-2 | 26-4 | 27-4 | 28-3 | 29-3 | 30-1 |
| 31-3 | 32-1 | 33-2 | 34-1 | 35-3 | 36-3 |
| 37-4 | 38-2 | 39-3 | 40-1 | 41-2 | 42-1 |
| 43-3 | 44-3 | 45-4 | 46-4 | 47-1 | 48-3 |